Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు ప్రాంసరీనోట్లు, లై సెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.
Rtn. ది. సి. హరిబాబు,
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
Phone : 3649

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 26

RAYMOND'S
RAYMOND'S
RAYMOND'S
RAYMOND'S
AUTHORISED DEALERS
**modren stores**
TRUNK ROAD
NELLORE.

## రాష్ట్రపతి ఎన్నిక తర్వాత

రాష్ట్రరాజకీయాలలో ప్రత్యర్థివర్గాలు బలగాలను మోహరిస్తున్నాయి; రాష్ట్రపతి ఎన్నిక జులై 12వ ముగిసిన అనంతరం పోరాటానికి సన్నద్ధమవుతున్నాయి. అసెంబ్లీసమావేశాలు అదిలో అనుకున్నట్లు నిరాఘాటంగా సాగడంలేదు. జులై 7 వ సమావేశాలు ప్రారంభమై సెప్టెంబరు మొదటివారంవరకు జరుగుతాయని ఇదివరలో అనుకున్నారు కాని ఇప్పుడు అవి జులై 7 నుండి నాలుగురోజుల పాటు మాత్రమే సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెండువారాల విరామం అనంతరం జులై ఆఖరువారంలో తిరిగి సమావేశాలు ప్రారంభమవుతాయి. శాసన మండలిలో ఖాళీఏర్పడనున్న పది స్థానాలకు ఎన్నికలు జరగడం, బడ్జెట్ సమర్పణతో ఆ సమావేశాలు సెప్టెంబరు వరకు కొనసాగవచ్చు.

రాష్ట్రపతి ఎన్నిక ముగిసినఅనంతరం ఆంధ్రప్రదేశ్‌లో పెద్దయెత్తున రాజకీయ పరిణామాలు సంభవిస్తాయని ఢిల్లీ సందర్శించివచ్చిన నాయకులు అందరూ ముక్త కంఠంతో చెబుతున్నారు. ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్, పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు పి. దాస జులై రెండవ వారంలో ఢిల్లీవెళ్ళినపుడు వారికికూడా ఇదే అభిప్రాయం కలిగింది. రాష్ట్రపతి

# రాష్ట్ర రాజకీయాలలో మార్పు?

## నాయకత్వంలో మార్పు జరుగుతుందా?

## మంత్రివర్గంలో మార్పులు జరుగుతాయా?

ఎన్నికఅనంతరం ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలను చక్కదిద్దుతానని వారికిప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హామీ ఇచ్చినట్టు చెబుతున్నారు.

**హైదరాబాదు లేఖ**

ఆ తర్వాత ఢిల్లీ వెళ్ళివచ్చిన ఆర్థిక మంత్రి కోన ప్రభాకరరావుకు, విద్యా మంత్రి కె. కేశవరావుకుకూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని ఢిల్లీ నాయకులు కలిగించారు. అంజయ్య అనుచరులైన మాజీమంత్రులు కె. ప్రభాకర రెడ్డి, జి వి సుధాకరరావుకుకూడా ఇదే అభిప్రాయం కలిగింది. వీరి ఢిల్లీయాత్ర సందర్భంగా మాజీముఖ్యమంత్రి అంజయ్య వైఖరిపై శ్రీమతి ఇందిరాగాంధి ఆగ్రహం వెలిబుచ్చినట్టు చెబుతున్నారు. తాము శ్రీమతి గాంధికి విధేయులమని ఒకప్రక్క చెబుతూ, మరొకప్రక్క పార్టీవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్న అభిప్రాయం ఆమెకు కలిగినట్టు చెబుతున్నారు.

అంజయ్య వ్యవహారం అలాజరిగితే, రాష్ట్రపతి ఎన్నిక అనంతరం రాష్ట్ర రాజకీయాలలో రాబోయే మార్పులు ఏమిటి? అవి ఏవిధంగా వుండబోతున్నాయి? అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలిగిన అధికారికమైన సమాచారం ఏదీ లేకపోయినప్పటికీ, ముఖ్యమంత్రి సన్నిహితులు, ఆయన ప్రత్యర్థులు కూడా తమకు అనుకూలమైన పద్ధతిలో పరిస్థితిని అన్వయించుకుంటున్నారు.

భవనం వెంకట్రామ్ పనితీరు ఢిల్లీ నాయకులకు సంతృప్తికరంగా లేదన్న మాట వాస్తవమని అందరూ అంగీకరిస్తున్నారు. ఆయనఇంతవరకు రాష్ట్రవ్యవహారాలను చక్కదిద్దలేకపోయాడని, ప్రజలపై ప్రభావం చూపలేకపోయాడని ఢిల్లీ నాయకులు భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల ఒకప్రముఖమంత్రివెళ్ళినపుడుశ్రీమతి గాంధి స్వయంగా పరిస్థితి అడిగితెలుసుకున్నట్లు చెబుతున్నారు. పి.వి. నరసింహారావు మినహా కేంద్రంలోని రాష్ట్రమంత్రులు ఎవరికీ వెంకట్రామ్‌పై పెద్దగా సదభిప్రాయం లేదనికూడా చెబుతున్నారు. పార్లమెంటు సభ్యులలో పలువురు ఆయనకు వ్యతిరేకంగా వున్నారు. రాష్ట్రమంత్రులు సరేసరి.

ఇటువంటి పరిస్థితులలో మరొకసారి నాయకత్వం మార్పుజరిగినా ఆశ్చర్యం లేదని, అధిష్టానవర్గం అవకాశంచూసి పనిముగిస్తారని ప్రత్యర్థివర్గంఅంటున్నది. నవంబరులో ఎన్నికలు జరుగుతాయన్న ఆలోచనలుమొలకెత్తాయి. దీనితో అసెంబ్లీ సమావేశాలు అనంతరం శ్రీమతి గాంధి రాష్ట్రనాయకత్వం మార్పు విషయమై ఆలోచన చేయవచ్చునని వీరు ఆశిస్తున్నారు. రాజీవ్‌గాంధి సైతం వెంకట్రామ్ శక్తిసామర్థ్యంపట్ల అసంతృప్తి వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. అంజయ్య ఐవారమని ఎంపికచేయడంలో కేంద్రమంత్రి పి. వి. నరసింహారావు తమను తప్పుదారి పట్టించారన్న అభిప్రాయంకూడా అధిష్టాన వర్గంలో కలిగిందని, పి. వి. వ్యతిరేకించినా, నాయకత్వమార్పు అనివార్యమని వీరు వాదిస్తున్నారు.

—శేషం 7 వ పేజీలో

విద్యార్థుల కోరికపై
**M. B., B. S., and B. E. / B. Tech.**
**ENTRANCE**
YEARLY COACHING
Admissions from 1st of August '82
కాలేజీలో సీట్లురాక INTER ప్రైవేట్‌గా వ్రాయు విద్యార్థులకు క్లాసులు జులై 24 నుండి
(Exemption, Examination Applications తెప్పించడం మొదలగు విషయాలు మేమే చూచెదము)

Estd : 1970. Phone : 4843
**Raju Tutorials**
Opp. Fish Market, Big Bazaar,
NELLORE–524 001.

Inter Sept. '82 పరీక్షలకు క్లాసులు జూలై 10 నుండి
SSC Sept. '82 పరీక్షలకు క్లాసులు జూలై 1 నుండి
Inter March '83 పరీక్షలకు క్లాసులు జూలై 24 నుండి
(కాలేజీలో చదువు విద్యార్థులకు అన్ని గ్రూపులకు క్లాసులు గలవు)
7th SSC March '83 పరీక్షలకు క్లాసులు జూలై 10 నుండి
(స్కూలుకుపోవు విద్యార్థులకు వారి స్కూలువేళలకు అనుకూలముగ క్లాసులు జరుపబడును.)
గమనిక: ఏవిద్యార్హత లేకపోయినా B.A./B. Com , S. S. C./7th Class పరీక్షలు వ్రాయవచ్చును.
అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయి. ప్రతి బ్యాచ్‌కు సీట్లు పరిమితం.
—: వివరాలకు :—
M. S. RAJU M A , (LITT) CORRESPONDENT.
K. P. RAJU, PRINCIPAL.

రండి త్వరపడండి! సభ్యులుగా చేరండి!!
**విజయ్ ఎంటర్‌ప్రైజెస్-నెల్లూరు-3**
వెస్టన్ టి. వి. లేక ఫ్రిజ్ స్కీము

| | |
|---|---|
| సభ్యుల సంఖ్య: | 75 నుండి 100 వరకు |
| కాలపరిమితి: | 30 నెలలు |
| నెలసరి వాయిదా మొత్తం: | రు. 185/-లు |
| చెల్లించవలసిన కాలము: | ప్రతినెల 5వ తేదీలోగా |
| లక్కీ డ్రాలు: | 15 |
| డ్రా తేదీలు: | ప్రతి రెండు నెలలకు ఒకసారి 10 వ తేదీన |
| వస్తువుపొందు విధము: | సగభాగము చెల్లించి సరియైన పూచితోటి తీసుకొనవచ్చును |

వినయ్ ఎలక్ట్రానిక్స్ షో రూమ్ నందు
మొదటి డ్రా 10-7-82 సాయంత్రం 7-00 గంటలకు
(మావద్ద హైపొతికేషన్ పద్ధతిలో టెలివిజన్లు ఇవ్వబడును)
సాంకేతిక నిపుణులచే సర్వీసు మా ప్రత్యేకత.
**వినయ్ ఎలక్ట్రానిక్స్**
ఆర్ టి.సి. బస్టాండువద్ద - నెలూరు-524 003

✱ మ్యారేజి స్పెషల్ డిజైన్స్

✱ రంజాన్ పండుగ సందర్భముగా రంగు రంగుల సరిక్రొత్త డిజైన్లు -

✱ అన్ని మ్యాచ్‌లకు, కాన్వెంట్ల యూనిఫారం వస్త్రములు మిల్లుధరకే లభించును.

విమల్ సిల్క్ హౌస్

కాపువీధి VIMAL నెల్లూరు



రాశి సిమెంటు

నాణ్యతకు - నిఖర తూకానికి - మన్నికకు నమ్మకమైనది ఇప్పుడు భవన నిర్మాణానికి - విరివిగా వాడబడుచున్నది.

ఆథరైజ్డు స్టాకిస్టు :

దేవరాయ ఏజెన్సీస్

16/1018. పొగతోట (కె. వి. ఆర్. పెద్ద దగ్గర)

నెల్లూరు -524 001

ఫోన్ : 4343



ESTD:1974

మీ ఉజ్వల భవిష్యత్తుకు రాచబాట!!

యూనివర్సల్ కాలేజి

రాయాజీ వీధి - నెల్లూరు

B.A.,B.Sc.,B.Com.,Inter.,S.S.C & Matric.

తరగతులకు శిక్షణనివ్వబడును.

M.AROGYAM.,M.A.
ప్రిన్సిపాల్.


# మార్గదర్శి సింగ్

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ మంత్రులకు మార్గదర్శి అని చెప్పాలి. తన రాష్ట్రంలో బందిపోట్ల మారణహోమాన్ని అరికట్టలేకపోతే తన పదవికి రాజీనామా యివ్వగలవన్నాడు; ఈనాడు ఆమాటమదిలపెట్టుకున్నాడు. తన విఫలతను హొప్పుకున్నందుకు ఆయన ఎంతైనా అభినందనీయుడు.

తన రాజీనామాను వి. పి. సింగ్ ఒక ప్రహసనం గావించలేదు సాధారణంగా రాజీనామాను పార్టీ అధినేతకు పంపడం, ఆయనకాని ఆమెకాని పదవిలో కొనసాగమని సలహా ఇవ్వడం, 'పురజనుల కోర్కె' మీద అన్నట్లు రాజీనామా ఉపసంహరించుకోవడం మామూలుగా జరిగే తంతు. సింగు అవిధంగాకాక, ఎవ్వరికీ చెప్పకుండా నేరుగా గవర్నరుకే రాజీనామా పత్రాన్ని పంపివేశాడు; తిరుగులేదని చెప్పాడేమో. అది వెంటనే ఆమోదింపబడింది. బాధ్యతను మీదవేసుకొని అనాడు లాల్‌బహదూరు శాస్త్రి, ఈనాడు విశ్వనాథ ప్రతాప్‌సింగ్ తమ పదవులనుండి వైదొలగారు. అందుకు కూడా సింగును అభినందించాలి!

గతసంవత్సరంపూలన్‌దేవిముఠా, ఒకగ్రామంలో 21 మంది ఠాకూర్లను కాల్చివంపింది. ఈ సంవత్సరం హైకోర్టు న్యాయమూర్తి అయిన ముఖ్యమంత్రి సోదరుడు, ఆయనకుమారుడు విష్కారణంగా తుదముట్టించబడ్డారు. మొన్న 27వతేదిరాత్రి ఒకేసమయంలో రెండుజిల్లాలలోని రెండు గ్రామాలలో మొత్తం పదహారుమంది పొట్టనపెట్టుకోబడ్డారు. కాన్పూర్‌జిల్లా దస్తన్‌పూర్లో పదిమంది; మెయిన్‌పురిజిల్లా రాంపురలో ఆరుగురు వధింపబడ్డారు. అనాడు పూలన్‌దేవి ముఠాగాని, ఈనాడు దస్తన్‌పూర్ ముఠాగాని కేవలం ప్రతీ

## జనాంతికం

కారంగా ఈ మారణహోమానికి పాల్పడ్డాయి. ఒకరు ఠాకూర్లనుబలిగొంటే, ఇంకొకరు యాదవులను హతమార్చారు. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే కాదు, దాని ఇరుగుపొరుగురాష్ట్రాలలో పైతం బందిపోటుది ఇష్టారాజ్యమైపోయింది. ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ లేకుండాపోయింది.

వి. పి. సింగ్ రాజీనామా ఈసమస్యను పరిష్కరిస్తుందనుకోవడం పొరపాటు. ఎంతవరకంటే, తనవేళ కానపుడు ఒక దణ్ణంపెట్టి తప్పుకోవడం పత్తిమోత్తనం! ఇది అసమర్థుల స్థానంలో సమర్థులు రావడానికి దోహదకరమవుతుందేమో చూడదగి వుంటుంది.

గాంతిభద్రతలు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతే. కాని రాష్ట్రప్రభుత్వాలకు అది అసాధ్యమైనపుడు, ఆ సమస్య మూడు నాలుగు రాష్ట్రాలకు సంబంధించినదైనపుడు, కేంద్ర ప్రభుత్వం రంగంలోకిదిగి, నాయకత్వంవహించి బందిపోట్ల బెడదనుండి ఆయారాష్ట్ర ప్రజలనుకాపాడడం ధర్మం. ఈ విషయంలో కేంద్రం విర్లిప్తవైఖరివహిస్తున్నదని మేమనము. కాని చేయదగినంత చేయడంలేదు, ఈసమస్యకు ఇవ్వతగినంత ప్రాధాన్యం ఇవ్వడం లేదని చెప్పకతప్పదు.

కేంద్రప్రభుత్వాన్ని ఇంకా అనేక సమస్యలు కలవరపెడుతుండవచ్చు. సతమతంచేస్తుండవచ్చు. కాని అన్నిటికంటే ప్రజలప్రాణాలకు రక్షణ కల్పించడం అవసరం. ఆ కనీసధర్మాన్ని నిర్వర్తించలేకుంటే అది ప్రభుత్వమే అనిపించుకోదు. విశ్వనాథప్రతాప్‌సింగ్ రాజీనామా అయినా కేంద్రప్రభుత్వం కళ్ళుతెరిపించాలని మా కోర్కె. అంతేకాదు: ఉన్నతపదవులలో వ్యక్తిగత అభిమానంతో పునాదులులేని వ్యక్తులను, అనుభవహీనులను, అసమర్థులను ప్రతిష్ఠించే సాంప్రదాయాన్ని వదనాడడం అవసరమనికూడా నాయకులు గుర్తించాలి!

# కేశవరావుగారి శ్మశానవైరాగ్యం!

అడలేక మద్దెల వోడని అడిపోసుకున్న అరగూతురు ఎవరోకాదు; మన విద్యామంత్రి కేశవరావుకు సయానా చెల్లెలి వివ మేనత్తకూతురే! ఆ పోలికలే అప్పటంగా అమరాయి మనవాడికి. ఆమెకు మద్దెల వోడయితే, ఈయనకనలు వద్దిలే మార్చమంటున్నారు. విద్యాశాఖలో తృప్తి (Job Satisfaction)లేదట శ్రీవారికి. పాపం, విద్యారంగాన్ని హెరాల్మొత్తంగా మరమ్మత్తు చేయబూనుకుంటే, అన్నీ అవరోధాలేనట! దానేసన్లు రద్దుచేద్దామని కత్తి కట్టారు నూరుకునేసరికి, 'స్వార్థపరశక్తులు'అడ్డుతగులుతున్నాయట, మధ్యాహ్న భోజన పథకం అమలుచేద్దామనేసరికి. 'ఒసోస్! వివేకయేమవుతుంది సొమ్ము'అంటున్నారట. విద్యావిధానంలో మార్పులు తేవాలంటే, 'ఓ యప్పో! నవ్విడయ్యా వీరు'అని ఎగతాళి చేస్తున్నారట!

అందుకని శ్మశాన వైరాగ్యంలో పడిపోయారు శ్రీమాన్ కేశవరావుగారు!

**జనవాణి**

శ్మశాన వైరాగ్యంలో పడినవారు ఈ యిల్లు ఈ వాకిలి, ఈసంసారం ఈ బంటం యివేవీ వద్దు-అనుకోవడం మామూలు కానీ కేశవరావుగారిది ఆరకం వైరాగ్యం కాదు. ఆయన విద్యాశాఖలో అనుకున్నది సాధించలేకపోయాడట; అందుకు ఆయన్ను వేరొకశాఖకు బదలీచేయాలట! అదీ శ్రీవారి కోర్కె.

మంత్రిగా తాను విఫలమైతే, పదవికి రాజీనామా చేసి తప్పుకోవాలి. అదిగౌరవప్రదమైన మార్గం. కానీ కేశవరావుగారికి పదవిమాత్రం పోగూడదు; శాఖమాత్రం మారాలి! ఎంతబాగుందండీ! సరే, పోనీండి; ఆయన్ను యిప్పుడు అర్జెంటుగా విద్యాశాఖనుంచి ఏ ఆరోగ్యశాఖకో మారుస్తారనే అనుకుందాం. అక్కడా వాలుగు నెలలుండి, 'నాకు తృప్తిలేదు, మరొకశాఖకు మార్చండ'ని 'గోలపెట్టరని గ్యారంటీ ఏముంది? ఇదేం బొమ్మలాటా కేశవరావుగారూ. ఈ బొమ్మ నచ్చకుంటే, మరొకబొమ్మకావాలని మారాంచేయడానికి?

నెల్లూరు —'నేనే'




WINTER IS YET TO COME
BUT OFF SEASON RATE COMES IN
LIMITED PERIOD OFFER
ON 165 Lit Single Door

HALLWYN REFRIGERATORS

Qualified Engineers in
Refrigeration
With excellent Service
Phone : 3666

REDDY & REDDY

Trunk Road - NELLORE.

# అమెరికాలో ఆత్మకూరు హృద్రోగ నిపుణుడు

మనదేశంలో మెడికల్ కాలేజిలైతే పుట్టగొడుగుల్లాగా పుట్టుగాని వస్తూనే వున్నాయి కాని: వైద్యశాస్త్రంలో సంభవిస్తున్న శాస్త్రీయాభివృద్ధిని అవగాహన చేసుకోవడానికి అవకాశాలేలేవు. ప్రపంచ వైద్యరంగంలో పరిశోధన అన్నది ఒక నిత్యకృత్యం దానిఫలితంగానే ప్రతి రోజూ, ప్రతిక్షణమూ ఏదో ఒక మార్పు కలుస్తున్నది; ఒకకొత్తవిషయం వెలుగులోకి వస్తున్నది: మనిషిని శారీరకంగా వేధించే ప్రతి జబ్బుకూ ఒక కొత్తనివారణ



మార్గం కన్పిస్తున్నది. తెలియని వారిని తెలుసుకోవాలన్న తపనతో శాస్త్రవేత్తలు నిర్విరామంగా కృషిచేస్తుంటారక్కడ వారికి అన్ని అవకాశాలు, ప్రోత్సాహం, ధన వస్తు యంత్ర సహాయం లభిస్తుంది.

వైద్యశాస్త్రాధ్యయనంలో లోతులు తరచి చూడాలనుకునేవారికి అమెరికా ఒక స్వర్గధామం. ఆ కోర్కెతోనే డాక్టర్ తూమాటి రామకృష్ణారెడ్డి (34) అమెరికా వెళ్ళారు హృదయకోశ అవరోధనల్లను క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్రంగా నేర్చుకో వాలన్నది ఆయన పెట్టుకున్న గమ్యం.

కృష్ణారెడ్డి ఆత్మకూరు ... లబ్ధిహయుడు ... ఆయన తండ్రి శ్రీ తూమాటి

### ఏ దేశమేగినా

నారపరెడ్డి ఆయన హైస్కూలు చదువంతా ఆత్మకూరులోనే గడిపారు: తర్వాత వి. ఆర్. హైస్కూలులో పి. యు. సి.. తిరు

—తరువ 11 పేజీలో

# రాష్ట్రపతి ఎన్నికలో కూడా క్రాస్ ఓటింగ్ ఉంటుందా?

రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెసు (ఐ) అభ్యర్థి గియాని జైల్‌సింగ్ గెలుపు రోడమీద రాతవంటిదే. సాంకేతికంగా జైల్‌సింగ్ 13 తేది నుంచి రాష్ట్రపతిగా గుర్తింపబడరాదు; కాని, వాస్తవానికి ఆయన నామినేషన్ వేసిననాటినుంచే రాష్ట్రపతి.

రాష్ట్రపతి ఎన్నికల ఎలక్టోరల్ కాలేజిలో కాంగ్రెస్ (ఐ) కివున్న మెజారిటీ వల్లనే ఆయన ఎన్నికను యింత ధీమాగా చెప్పగలము. ఎలక్టోరల్ కాలేజిలో మొత్తం ఓట్లవిలువ 10, 68, 763 అయితే, అందులో ఐ కాంగ్రెస్‌వి, 6,69,922; ప్రతిపక్షాలన్నింటికీ కలసి 3,86,894 వున్నాయి.

పార్లమెంట్ ఉభయసభల సభ్యులు, రాష్ట్ర అసెంబ్లీసభ్యులు ఈ కాలేజిలో ఓటర్లు. రాష్ట్ర అసెంబ్లీ సభ్యుల సంఖ్యను, రాష్ట్ర జనాభాతో, ... 

> రాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్ సరళి

వెయ్యితో భాగహరించి ఎమ్మెల్యేల ఓటువిలువ నిర్ణయిస్తారు: ఎమ్మెల్యేల మొత్తం ఓట్లవిలువతో, పార్లమెంట్ సభ్యులసంఖ్యను భాగహరించి వారి ఓటు విలువ నిర్ణయిస్తారు; దీనిప్రకారం ఒక ఎం. పి. ఓటువిలువ 702; ఎమ్మెల్యేల విలువ రాష్ట్రాన్నిబట్టి మారుతుంది. సిక్కిం ఎమ్మెల్యే ఓటువిలువ 7 అయితే, ఉత్తరప్రదేశ్ శాసనసభ్యుడి విలువ208. మన రాష్ట్రంలో దీనివిలువ 172. కేంద్ర పాలితప్రాంతాలు, ... నామినేటెడ్ సభ్యులు ఈకాలేజిలో ఓటర్లుగా చేరడానికి అనర్హులు.

రాష్ట్రాలవారిగా కాంగ్రెస్ (ఐ): ప్రతి పక్షాల బలాబలాలు ఇవి!

ఆం. ప్ర. 37592, 5624; బీహార్ 33234, 22968; గుజరాత్

—తరువ 8 పేజీలో

# చైనాతో స్నేహం మళ్లీ యెన్నాళ్లకు?

చైనాతో మన సంబంధాలు మళ్ళీ చర్చకు వస్తున్నవి. ఆ సీమకు వెళ్ళిన ఒక జాతీయ కార్మికనాయకుల ప్రతినిధి వర్గ ముఖ్యుడు, పర్యటనానంతరం పలకడంలో. సరిహద్దు సమస్య తమ దృష్టిలో లేదని- అంతకంటె ముఖ్యమైన వ్యాపార-సాంస్కృతిక బాంధవ్యాలు ముఖ్యమనీ చైనానాయకులు భావిస్తున్నారు.

జనతాపార్టీ నాయకులైన సుబ్రహ్మణ్య స్వామి లోగడ చైనావారితో సంభాషించి వచ్చి, అసలు సరిహద్దుల గీతలు ... లేవనీ, ఆ సమస్యను పరిష్కారమైతే, సరిహద్దు సమస్య పరిష్కారంలో ఎట్టి చిక్కూ వుండదని తాను నిశ్చయిస్తున్నట్లు పలికినారు. ఇది చదువరు లెరుగుదురు.

ఇప్పుడు మళ్లీ చైనాకెళ్లి మన రాయబారి సమక్షంలో చైనా నాయకులతో సుబ్రహ్మణ్యస్వామి చర్చించినపుడు, ఇతర విషయాలట్లుండగా సరిహద్దులవిషయమై చైనాప్రతిపాదనల ... 

### చుండి జగన్నాథం

తారత ప్రతిపాదనలు అదనంగా ఆరంభానుగానూ వున్నవని తెలిందట.

1983 ఆఖరులోగా రెండుదేశాల మధ్య ఒప్పందం కుదిరితే ... స్వామి అభిలాష, ఆశయం

రాజకీయంగా ఆకొక్క పెట్టుడు పెట్టితే

తరువ 8 వ పేజీలో


# రైతుల పాలిటి కల్పతరువు రామగుండం యూరియా






ఆంధ్రప్రదేశ్ లో
తయారు చేయబడుతున్న
యూరియా,
రామగుండం యూరియా.
అన్ని పంటలకు,
అన్ని కాలములకు
అనువైన ఎరువు
వాడండి
రామగుండం యూరియా.

FCI

దీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.

అమ్మకపు విభాగము
6-2-30/C, లకిడి కా పూల్,
హైదరాబాదు-500 004.

Sobhagya

# రాజకీయ విరోధాలు మరీ ఇంత దిగజారాల్నా?

కాంగ్రెస్‌వారు రొమ్ముగుంటలోవనంతా లాడుకొంటున్నారు- నేత్రపర్వంగా! తనివి దీరా తిలకించి తరించాలంటే, పోదాం పదండి కావలికి-

ఒక కాంగ్రెస్‌మంత్రిని ప్రతిపక్షాలు బాయ్‌కాట్‌చేయటం, నల్లజెండాల ప్రద

## కావలి గిరిజన కాలనీకి మంత్రి జనార్ధనరెడ్డి ప్రారంభోత్సవం చేయబోతే తలుపులు బిడాయించేసి కాలనీలో పిట్టలేకుండా చేశారు!

ర్శించటం వగైరా కార్యక్రమాలు విన్నాము, చూశాము. కాని కాంగ్రెస్‌వారే కాంగ్రెస్‌మంత్రిని బహిష్కరించడం ఎక్కడైనావుందా? ఈ వింతల్లోవింత మొన్న 26 తేది కావలిలో జరిగింది. కావలి మునిసిపాలిటీలోని కొనదిన్నె ప్రాంతంలో 95 యిళ్ళ గిరిజనకాలనీకి అనాటి సాయంకాలం ప్రారంభోత్సవతంతు జరగాలి; రెవిన్యూమంత్రి శ్రీ జనార్ధనరెడ్డి రిబ్బను కత్తిరించాలి; అందుకు జరగాల్సిన హంగామా అంతా జరిపించారు. తోరణాలు అలంకరించారు; షామియానాలు కట్టించారు; స్వాగతాలు రాయించారు.

కాని ప్రారంభోత్సవం మాత్రం జరగలేదు. అమాట వినగానే, మనం బహుశా మంత్రిగారు రాలేదేమో, అందువల్ల కార్యక్రమం రద్దయిందేమోననుకొంటాం. కాని యిక్కడ జరిగిందదికాదు. మంత్రిగారేమో సిద్ధంగానే వున్నారు; కాని కార్యక్రమమే రద్దుకావలసి వచ్చింది!

ప్రారంభోత్సవం యింకొక గంటలోగా ప్రారంభంకాబోతుందనగా, ఇళ్లకుతాళాలు పడ్డాయి. 95 యిళ్ళకూ తాళాలు పడ్డాయి. ఒక్క పిట్టకూడా కంటికి అయిపులేకుండా పోయారు. పిల్లాజెల్లా, ముసలీ ముతకా, అడామగా - అందరూ ఇళ్ళకు తాళాలువేసుకొని, పోలోమని సినిమాలకు చెక్కేశారట! ఇల్లు యిచ్చువారున్నా, పుచ్చుకొనువారులేరు! అదీసంగతి.

ఐతే యింతకూ ఎందుకట్లా జరిగిందంటే, మొదటే చెప్పాముకదా- కాంగ్రెస్ రొచ్చురాజకీయాలు! కావలిటౌన్లో జరిగే కార్యక్రమాన్ని మాటవరసకైనా శాసనసభ్యుడి చెవినివేయలేదట; మునిసిపాలిటీకి సంబంధించిన కార్యక్రమమైనా ఛేర్మన్‌కు తెలియజేసినట్టులేదు. కావలి రాజ్యంలో తన అనుమతిలేనిదే కాకిఅయినా కావుమనడానికి లేదనిగదా ఎం. ఎల్. ఎ. యానాదిరెడ్డిగారి ఢంఢకావనం. మరి తనతో చెప్పకుండా, తన 'అనుమతి' లేకుండా, ఎంతమంత్రిఅయినా మాత్రం రావడమేమిటి, ప్రారంభోత్సవం చేయడమేమిటి- అనే కినుకతోనో, ధిక్కారంతోనో, మంత్రినే బహిష్కరింపజేశాడని వినికిడి.

జిల్లామంత్రికి జిల్లాలో తనయిష్టం వచ్చినచోటుకు, యిష్టంవచ్చిన కార్యక్రమానికి వెళ్ళేహక్కులేదా- అన్నప్రశ్న అటుంచండి! ఒకవేళ శాసనసభ్యుడికి

—కొరవ 12వ పేజీలో

# నెల్లూరుటౌన్ బైపాస్‌రోడ్డుకు తిలోదకాలు?

నెల్లూరుకు బైపాస్‌రోడ్డు నిర్మించే ప్రతిపాదన బుట్టదాఖలైపోయింది. దీనికి ప్రత్యామ్నాయంగా మరొక పథకంకోసం అన్వేషిస్తున్నట్లు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఎన్. వెంకటస్వామిగారు మాతో చెప్పారు. టౌన్‌లో పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, పెన్న బ్రిడ్జి దగ్గరనుంచి టౌనుకు తూర్పుగా వేదాయపాళెంవద్ద ట్రంకురోడ్డులో కలుపుతూ ఒక రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదన నాలుగైదేళ్ళ క్రితమే వచ్చింది. దానికొక పథకం కూడా సిద్ధంచేశారు. ఐతే ఎందువల్లనో, రోడ్డునిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేశారు. ఈలోగా బైపాస్‌రోడ్డు నిర్మించా లనుకున్న ప్రాంతాలలోకూడా ఇళ్ళుపెరిగి

**సింహపురి**

పోయాయి. భక్తవత్సలనగర్, చంద్రమౌళి నగర్ వంటి ప్రాంతాలు టౌనులో బాగంగా కలిసిపోయాయి. ఈ స్థితిలో బైపాస్‌రోడ్డు నిర్మించినా వృధాయేనని

—కొరవ 11వ పేజీలో

# కోరంలేని కావలి సమితి!

కావలి సమితి సర్వసభ్య సమావేశం కోరమ్ లేనందువల్ల మరొకసారి వాయిదా పడింది. మొన్న 28 తేది ఉదయం సమావేశం జరగాల్సింది. మొత్తంసభ్యులు 58 మంది. సమావేశానికి హాజరైంది పన్నెండుమంది! సమితి అధ్యక్షుడు శ్రీ వి. అయ్యపరెడ్డి సమావేశం వాయిదా వేయడమైనది అని మినిట్స్ పుస్తకంలో రాసుకొని, చక్కాలేచివెళ్ళాడు.

ఇట్లా 'కోరంలేక సమావేశం వాయిదా వేయడం' యిప్పుడొక్కసారేకాదు; ఇప్పటికి ఆరు సమావేశాలకు ఇదేగతి. పంచాయితీ ఎన్నికలతర్వాత యింతదాకా ఒక్క సమావేశమైనా జరగలేదట; అన్నిటికీ కోరం కొరవేనట.

పంచాయితీ ఎన్నికల అవకతవక ఇది. సమితి అధ్యక్షుణ్ణి సర్పంచ్‌లు ఎన్నుకునే పాతపద్ధతికి స్వస్తిచెప్పి, నేరుగా ప్రజలే ఎన్నుకొనే కొత్తవిధానాన్ని ప్రవేశపెట్టారు గదా? అట్లా ఎన్నికైన అధ్యక్షుడికి సమితి సర్వసభ్య సమావేశంలో మెజారిటీ లేకపోతే ఏమిచెయ్యాలి అన్నప్రశ్నకు సమాధానంలేదు. అదే జరిగింది కావలి సమితిలో! సమితి అధ్యక్షపదవికి జరిగిన ఎన్నికలో అయ్యపరెడ్డి గెలిచాడు; ఎమ్మెల్యే యానాదిరెడ్డి ఓడిపోయాడు. ఐతే సర్పంచ్‌లలో మాత్రం యానాదిరెడ్డికే ఆధిక్యత. ఆ మెజారిటీతో కోఆప్షన్ సభ్యుల బలంకూడా చేరడంతో, సర్వసభ్య సమావేశంలో యానాదిరెడ్డి వర్గా

**జిల్లావార్తలు**

నికి తిరుగులేని ఆధిక్యతయింది; అయ్యపరెడ్డి అధ్యక్షుడైనా, సర్వసభ్య సమావేశాల్లో 'ఉత్తచబ్రయ్య' అయ్యాడు. అనాటినుంచి యానాదిరెడ్డి వర్గం పనిగట్టుకొని ప్రతి సమావేశానికి కోరం రానివ్వకుండా చేస్తూంది.

సమితి కార్యకలాపాలన్నిటికీ సర్వసభ్య సమావేశంలో ఆమోదముద్ర పుండాలి; అక్కడి తీర్మానాల ననుసరించే ఏపని అయినా జరగాలి. కావలి సమితి సర్వసభ్య సమావేశాలే జరక్కపోవడంతో విచిత్రమైన ప్రతిష్ఠంభన యేర్పడ్డమేగాక, పరిపాలనకూడా స్తంభించిపోయింది. ఈ రాజకీయ కీచులాటలతో సమితి పనిగ

—కొరవ 12వ పేజీలో


ఇంజనీరు కావలయునని కోరుచున్నారా?
మద్రాసు హైదరాబాదు వెళ్ళనవసరంలేదు

Next Batch క్లాసులు ప్రారంభం 17-7-82 తేది
స్థాపితం : 17-7-1980

శ్రీ చదలవాడ
కాలేజి ఆఫ్ ఇంజనీరింగు
(అత్యుత్తమ కోచింగ్ సెంటర్)
జి. టి. రోడ్డు (ఫత్తేఖాన్‌పేట బస్సుస్టాప్‌కు ఎదురుగా)
నెల్లూరు-524003

**A.M.I.E. (India)**
(Equivalent to B. Tech)

: అడ్మిషన్‌కు కనీస విద్యార్హతలు :
Studentship : 10th Class with Composite Maths
Section A : ఇంటర్‌మీడియేట్ M. P. C. లేదా
L. C. E.. L. M. E., L. E. E.
డిప్లొమా విద్యార్థులకు ప్రత్యేకతరగతులు కలవు.
ప్రతి తరగతికి సీట్లు పరిమితం

Contact :
**D. RAMMOHAN**
23/314-A Ashok Nagar
Tekkemitta, Nellore-524003




**చంద్ర చూర్ణము**

కడుపులో GAS ఎక్కువగావేరుటవలన కలుగుఉబ్బరము. ఛాతిలో నొప్పి, గుండెమీద వత్తిడి, మలబద్ధకము, ఆకలిమందగించుట వంటి గ్యాస్ట్రిక్ వ్యాధులకు ఉత్తమ ఆయుర్వేద చికిత్స.

130 గ్రా. (10 రోజులకు) పాకెట్ రూ. 8/-
(పోస్టు ద్వారా రూ. 12-75)
400 గ్రా (30 రోజులకు) పాకెట్ రూ. 21/-
(పోస్టు ద్వారా రూ. 27-75)

డిస్ట్రిబ్యూటర్లు : శ్రీరాం ఏజన్సీస్, జనతాపేట, కావలి
స్టాకిస్టులు: వివేకా మెడికల్స్, పొగతోట, నెల్లూరు -

కావలిలోని అన్ని మందులషాపులలో దొరకును.

C. NARAYANASWAMI PILLAI
RETIRED STATION MASTER
సాంవత్సరీకం 7-7-82

## సంస్మరణ

మీ ఆశీస్సుల చలువపందిరిలో మమ్మల్ని పెంచి మా మదిలో కోటి మధురానుభూతుల్ని పంచి అనురాగం పండించిన మీ వాత్సల్యానికి మా నివాళి - మానుంచి దూరమై ఏడాదిగడచినా ఎప్పుడూ ఆత్మీయత మూర్తీభవించిన మీరూపం మా గుండెల్లో నిండుగా వెలుగుతూనే వుంది. భువిలో మమతలు కురిపించిన మీమూర్తికి- దివినుండి దీవించే మీ దివ్యస్మృతికి

మా శ్రద్ధాంజలి

వరలక్ష్మీదేవి
సుసీలాదేవి
కుమార్తెలు

సి. భక్తవత్సలంపిళ్లై
సి. రామకృష్ణ
సి. రాధాకృష్ణ
కుమారులు

